బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీఎమ్మెల్యే

బాధిత కుటుంబాన్ని ఓదార్చుతున్న మాజీఎమ్మెల్యే బీరం

కొల్లాపూర్, అక్టోబర్ 18 : మండలంలోని చింతలపల్లికి చెందిన హరికృష్ణ కుటుంబాన్ని మాజీఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల హరికృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అలాగే శుక్రవారం పలుబాధిత కుటుంబాలను సైతం ఆయన పరామర్శించి ఓదార్చారు. భవిష్యత్తులో అంతామంచి జరుగుతోందని పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిహామీలను అమలు చేయడం లేదన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌లో ప్రతిఒక్కరూ పాల్గొనాలి

విద్యార్థినికి టోపీ బహూకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

- మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, అక్టోబర్ 18 : స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లో ప్రతిఒక్కరూ పాల్గొనాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో స్వామి వివేకానంద సేవా బృందం, జిల్లా యువజన క్రీడల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ హాజరయ్యారు. కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడు తూ.. ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి, పొడి చెత్తపై అవగాహన పెంచుకోవాలన్నారు. మున్సిపాలిటీ స్వచ్ఛభారత్, పరిశుభ్రత అంశంలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాల నుంచి పురస్కారాలు అందుకుందని చెప్పారు. అంతకుముందు వివేకానంద మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్‌పై అనేక కార్యక్రమాలు రూపొందిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు స్వచ్ఛభారత్ కిట్లను(డైరీ, టోపీలు, పెన్నులు) పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ ఆంజనేయులు, హెచ్ఎం రాజు, హర్షిత్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

బకాయిలను వసూలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్

మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 18 : అచ్చంపేట పట్టణంలోని అభివృద్ధి జరగాలంటే ప్రతిఒక్కరి భాగస్వామ్యం తప్పనిసరని మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని పలు వ్యాపార సముదాయాల వద్ద వెళ్లి పెండింగ్ బకాయిలను వసూలు చేస్తూ మాట్లాడారు. పట్టణాభివృద్ధి ప్రజలచేతిలో ఉందని మున్సిపల్‌కి సంబంధించిన బకాయిలను సకాలంలో చెల్లించి అభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పడాలని ఆయన కోరారు. అదేవిధంగా పట్టణంలో నివసించే ప్రజలు తమ ఇంటి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అనిత, ఆర్ఐగౌస్, వార్డు అధికారులు శంకర్, అనిత, పార్థ, మహమూద్, బిల్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లమల చెంచులకు ఉపాధి కల్పించాలి

హస్తకళల అసిస్టెంట్ డైరెక్టర్‌కు బట్టసంచి అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 18 : నల్లమలలోని చెంచు, గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించాలని మాతృభూమి సంస్థ అధ్యక్షుడు రమాకాంత్ కోరారు. శుక్రవారం ఫౌండర్ మంజులతో కలిసి తెలంగాణ హస్తకళలశాఖ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ సువర్చలను కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం వెదురుతో పనిముట్ల తయారీ, ఇతర చేతివృత్తులు చేసేవారికి అవసరమైన శిక్షణ ఇప్పించాలని, స్వయంకృషితో ఎదిగిన వారికి ముద్రలోన్లు వచ్చే విధంగా సహకరించాలని వారు తెలిపారు. తయారుచేసిన బట్ట సంచులను ఏడీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆవోక్, అరవింద్, బిపిన్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో సిబ్బంది అందుబాటులో ఉండాలి

తిమ్మాజిపేట, అక్టోబర్ 18 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది వైద్యసేవలందించడానికి 24 గంటలు అందుబాటులో ఉండాలని జిల్లా లెప్రసిఅధికారి వెంకటయ్య అన్నారు. శుక్రవారం పీహెచ్‌సీలో సమీక్ష సమావేశం నిర్వహించారు. టీబీ, రక్తహీనత కేసులు లేకుండా చూడాలని, ప్రతి కాన్పు దవాఖానలో జరిగేలా చూడాలన్నారు. ఈ సందర్భగా ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు కృషి చేయాలని వైద్యులు ఇస్మాయిల్, కల్పనలు సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

కావలెను
★ ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో టీమ్ లీడర్స్‌గా మహబూబ్‌నగర్ మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో పని చేయుటకు M/F కావలెను. అర్హత 10th ఆపై, వయస్సు: 25 ఆపై. సంప్రు సెల్: 9393055164.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్

- ***టార్చ్ ర్యాలీకి స్వాగతం పలికిన కలెక్టర్ సంతోష్***

జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, అధికారులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 18 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణానికి శుక్రవారం చేరుకోగా కలెక్టర్ బదావత్ సంతోష్ స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీ జెడ్పీ స్కూల్ నుంచి లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్ వరకు కొనసాగింది. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో పాటు, క్రీడాభిమానులు, పీఈటీలు, క్రీడాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీ మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ యువతలో క్రీడాకారులను వెలికితీసి వారికి మంచి సౌకర్యాలు కల్పించి, మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ క్రీడలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. యువత క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరకంగా ధృడంగా ఉండడమే కాకుండా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. సీఎం కప్ పట్ల విస్తృతంగా చైతన్యం కలిగించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువమంది క్రీడాకారులు పాల్గొనేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లాయువజన, క్రీడల అధికారి సీతారాం, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షలు సజావుగా నిర్వహించాలి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 18 : నవంబర్ 17,18 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్-3 రాత పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని, పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్‌సంతోష్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి తన కార్యాలయం నుంచి కలెక్టర్లు, పోలీస్ అధికారులతో గ్రూప్3 పరీక్షల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవసహాయం, అదనపు ఎస్పీ రామేశ్వర్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుంచి 9,792 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారన్నారు. నవంబర్ 17, 18 తేదీల్లో జరిగే పరీక్షలకు 33 పరీక్షా కేంద్రాలను గుర్తించామని పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి కలెక్టర్‌కు తెలిపారు.

పురుగుల మందు తాగి మహిళా ఆత్మహత్య

తిమ్మాజిపేట, అక్టోబర్ 18 : మండలంలోని చేగుంట గ్రామంలో పురుగుల మందు తాగి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కవిత(38) కొన్నేండ్లుగా కడుపునొప్పితో బాధపడుతున్నట్లు ఆయన తెలిపారు. దీనిని భరించలేక ఈ నెల 14 ఇంట్లో ఎవరులేని సమయంలో పురుగులమందుతాగి పడిపోగా కుటుంబ సభ్యులు మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. భర్త విజయ్‌కుమార్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

యువకుడు ఆత్మహత్యా యత్నం

లింగాల, అక్టోబర్ 18 : మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. ఈ నెల 14న ముగ్గురు యువకులు మండల కేంద్రంలోని ఓ పెట్రోల్‌బంకులో పనిచేస్తున్న వ్యక్తితో గొడవపడినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. కాగా సదురు ఆ వ్యక్తి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఇరువర్గాల మధ్య సయోధ్య కుదరడంతో సమస్య సద్దుమణిగింది. కాగా పెట్రోల్‌బంకులో దాడి జరిపిన యువకుల ప్రవర్తన మంచిగా లేకపోవడంతో ఆ ముగ్గురు యువకులకు గుండు గియించాలని పోలీసులు వారి కుటుంబ సభ్యులకు తెలపడంతో శిరోమండనం చేయించినట్లు తెలిసింది. ముగ్గురిలో ఒకరైన నితిన్‌కుమార్ అవమానంగా భావించి ఇంట్లో ఉరేసుకుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. యువకుడు జిల్లా కేంద్రంలోని ఏరియా దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఘటనకు సంబంధించి ఏఎస్సై శ్రీనివాసులు వివరణ ఇస్తూ.. పెట్రోల్‌బంకులో గొడవ జరిగిన మాట వాస్తమేనని కానీ వారి మధ్య సయోధ్య కుదిరిందని తెలిపారు. యువకులలో మార్పు రావడానికి శిరోమండనం చేయించాలని కుటుంబ సభ్యులతో తెలపడం మాత్రమే జరిగిందని ఆయన తెలిపారు. కాగా యువకుడి ఆత్మహత్యాయత్నానికి సంబంధించి విషయం తమకు తెలియదని ఏఎస్సై తెలిపారు.

బస్సు-బైక్ ఢీకొని యువకుడు మృతి

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 18 : బస్సు, బైక్ ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన వెన్నచర్ల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకున్నది. మండలంలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన సంపంగి శైలేష్(18) తన స్నేహితుడు సాయికుమార్‌తో కలిసి బైక్‌పై నుంచి బండరాయిపాకుల గ్రామానికి వెళ్తుండగా ఆర్టీసీ బస్సును ఢీకొట్టి కిందపడ్డారు. దీంతో వారిని స్థానికులు 108 అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ జనరల్ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ శైలేష్ మృతి చెందగా, సాయికుమార్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. మృతుడి అన్న సంపంగి రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ రాంచంద్రయ్య తెలిపారు.

మేక పిల్లలపై కుక్కల దాడి

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 18 : మేక పిల్లలపై కుక్కలు దాడిచేసి చంపిన ఘటన శుక్రవారం మండలంలోని వెన్నచర్ల గ్రామంలో చోటు చేసుకున్నది. మహేశ్, నాగరాజులకు చెందిన మేక పిల్లల మందపై కుక్కలు దాడిచేయడంతో నాలుగు మేక పిల్లలు మృత్యువాతపడగా, ఆరు పిల్లలు తీవ్రంగా గాయపడినట్లు బాధితులు పేర్కొన్నారు. దాదాపు 40 వేల నష్టం వాటిల్లిందన్నారు. గ్రామంలో కుక్కల దాడులు ఎక్కువయ్యాయని, అధికారులు స్పందించి కుక్కల బారి నుంచి కాపాడాలని బాధితులు కోరుతున్నారు. ప్రభుత్వం తమకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేటరూరల్/బల్మూర్/ ఉప్పునుంతల అక్టోబర్ 18 : ప్రభుత్వం పేదప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్‌ఫండ్, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు, మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది మండలాల పరిధిలో 241 కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 100 సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, తాసీల్దార్ శైలేంద్రకుమార్‌తో పాటు వివిధ మండలాల తాసీల్దార్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు నాయకులు పాల్గొన్నారు.

గిరిజనులు ఐక్యతతో ఉండాలి

ఉప్పునుంతల, అక్టోబర్ 18 : గిరిజనులు ఐక్యతతో ఉండి తండాలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని ఫిరట్వాన్‌పల్లి తండాలో శుక్రవారం గిరిజనుల ఆరాధ్య దైవమైన తుల్జాభవాని ఆలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలోని గిరిజనులు ఎత్తైనగుట్టపై గుడిని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. తండాలో మౌలిక సదుపాయాలను కల్పిస్తుందన్నారు. తండా రోడ్డు బీటీ రెన్యూవల్ చేస్తామని, నెలరోజుల్లో తండాకు ఇందిర మ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానన్నారు. కార్యక్రమం లో నాయకులు అనంతారెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

శిక్షణను ఉపయోగించుకోవాలి

అమ్రాబాద్, అక్టోబర్ 18 : ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోర్సులను యువకులు శిక్షణ అవకాశాలను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని మన్ననూర్ ఐటీఐలో అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లో నూతనంగా ప్రవేశపెట్టిన ఆరుకోర్సుల విభాగాలను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ విభాగంలో అనేక రకాలైన ఉపాధి కల్పించే కోర్సులను ప్రవేశపెట్టిందన్నారు. అందులో భాగంగా యంగ్ ఇండియా స్కిల్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా శిక్షణ పొందిన యువకులకు వివిధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

వేధింపులకు గురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయండి

మాట్లాడుతున్న అదనపు ఎస్పీ రామేశ్వర్

- అదనపు ఎస్పీ రామేశ్వర్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 18 : విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైతే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, ఆదుకునేందుకు పోలీస్‌శాఖతోపాటు షీటీమ్ సిబ్బంది అండగా ఉంటారని అదనపు ఎస్పీ రామేశ్వర్ అన్నారు. ఎవరు ఫిర్యాదు చేసినా గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆటకట్టించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. శుక్రవారం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థినులకు షీటీమ్ ఇన్‌చార్జి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ర్యాగింగ్, వేధింపులు, ఫోన్ వాడకం వల్ల కలిగే నష్టాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలు, బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారని, సన్నిహితులు, బాగా కావాల్సిన వారి నుంచి వేధింపులకు గురవుతున్నారన్నారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, అధైర్య పడొద్దన్నారు. జిల్లాలో షీటీమ్ విస్తృతంగా పనిచేస్తుందని, బాధితులు 100 లేదా 8712657676 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శ్రీలత భరోసా సేవలు, ఫోక్సో చట్టంపై వివరించారు. సఖి సెంటర్ అడ్మిన్ సునీత సఖీ సేవల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గౌసియా, అధ్యాపకులు, విద్యార్థులు, షీటీమ్ సభ్యులు వెంకటయ్య పాల్గొన్నారు.

భోగ మహేశ్వర ఆలయ పునఃనిర్మాణానికి కొలతలు

బోగమహేశ్వర ఆవరణలో ఆలయ నిర్మాణానికి కొలతలు తీసుకుంటున్న అధికారులు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 18 : శ్రీశైల ఉత్తర ద్వా రంగా బాసిల్లుతున్న ఉమా మ హేశ్వరస్వామి దేవస్థాన కొండకింద భోగమహేశ్వర పంచలింగాల ఆవరణలో పెద్దలింగాల ఆలయ పునఃనిర్మాణ పనులను జిల్లా దేవాదాయ ధర్మదాయశాఖ ఇంజినీరింగ్ అధికారి బాలయ్య ఆధ్వర్యంలో కొలతలు తీసుకున్నారు. ఆలయచైర్మన్ బీరం మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. రూ 4.80 లక్షలతో పెండింగ్ పనులు, రూ.15లక్షలతో పాతమండప స్థానంలో కొత్త మండప నిర్మాణం, సీజీఎఫ్ నిధులతో నూతన ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి కొలతలు చేసి దేవదాయ, ధర్మదాయశాఖ ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పవన్, వినోద్‌కుమార్, మాజీ చైర్మన్ లచ్చునాయక్, ఈవో శ్రీనివాసరావు, అర్చకులు వీరయ్యశాస్త్రి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సహాయకులకు కొనసాగుతున్న శిక్షణ

శిక్షణలో మాట్లాడుతున్న ఎంపీడీవో జ్యోతిపరోషియా

తాడూరు, అక్టోబర్ 18 : మండలకేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం గ్రామ మంచినీటి సహాయకులకు మూడోరోజు ఎంపీడీవో జ్యోతిపరోషియా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో పని చేస్తున్న మంచినీటి సహాయకులందరికీ సింగిల్‌ఫేజ్, త్రీఫేజ్ విద్యుత్ మోటర్ల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మోటర్ల వినియోగంపై వచ్చే సమస్యలపై అధిగమించాలి, ఎలా గుర్తించాలి, వచ్చిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి ఏ విధంగా తీసుకెళ్లాలన్నా అంశాలపై శిక్షణనిచ్చినట్లు ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో తాగునీటికి సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ శివశంకర్, ట్రైనర్, గ్రామ మంచినీటి సహాయకులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

ఉప్పునుంతల, అక్టోబర్ 18 : పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాలలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని సదగోడులో 257 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు పశువైద్యాధికారిణి దీప్తి తెలిపారు. పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమల, బాలకోటనాయక్, మేరాజ్, హబీబ్, అంజయ్య పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, అక్టోబర్ 18 : మండలంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కొనసాగుతున్నది. శుక్రవారం అప్పాజిపల్లి, లక్ష్మనాయక్‌తండా, ఆవంచలో పశువైద్యాధికారులు, సిబ్బంది టీకాలను వేశారు. ఈ సందర్భంగా 142పశువులు, గేదలకు టీకాలను వేసినట్లు పశువైద్యాధికారి ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తిరుపతయ్య, విజయ్, లలిత, శాంతయ్య, గోపాలమిత్రలు స్వామి, జగ్జీవన్, మన్మదచారి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెట్టడం సరికాదు

వెల్దండ, అక్టోబర్ 18 : బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులచే ప్రభుత్వం అక్రమకేసులు పెట్టించడం సరైనపద్ధతి కాదని, ఇది ముమ్మాటికీ అధికార దుర్వినియోగమని బీఆర్ఎస్ నాయకుడు రాజు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాజ్యాంగ పరంగా ప్రజలపక్షాన ప్రతిపక్షం ప్రశ్నించే హక్కు ఉంటుందని, ప్రతి పక్ష బీఆర్ఎస్ నాయకులు ఎక్కడ ప్రశ్నించిన వారిపై అక్రమకేసులు బనాయించడం రాజ్యాంగా విరుద్ధమన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పినట్లుగా మీకు కొన్నిరోజుల్లో ప్రతిపక్ష హోదానే ఉంటుందని, అది గుర్తెరిగి అధికారపక్షం ముందుకెళ్లాలన్నారు.

మాలల ఆత్మగౌరవసభ పోస్టర్ ఆవిష్కరణ

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 18 : మండలంలోని సిద్దాపూర్, బొమ్మనపల్లి గ్రామాల్లో శుక్రవారం మాలల ఆత్మ గౌరవ సభ పోస్టర్‌ను మాల మహానాడు నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా బొమ్మనపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ డివిజన్ అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ.. ఈ నెల 27న నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలో ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని, అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. సిద్దాపూర్‌లో హల్లో మాలల చలో నాగర్‌కర్నూల్ కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆనంద్, దివాకర్, నరహరి, బాల్ నారాయణ, మల్లయ్య, వెంకటేశ్, ఆంజనేయులు, సాయిలు, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏవోకు సన్మానం

లింగాల, అక్టోబర్ 18 : మండల వ్యవసాయాధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనిల్‌కుమార్‌కు స్థానిక రైతువేదికలో సింగిల్‌విండో సీవో పాండు, ఏఈవోలు సురేందర్, శ్రీనిధి, రవికుమార్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇక్కడ విధులు నిర్వహించిన నాగార్జునరెడ్డి బదిలీపై అలంపూర్ వెళ్లగా అనిల్‌కుమార్ కొత్తగా విధుల్లో చేరారు.

గ్రూప్-1 అభ్యర్థులపై లాఠీఛార్జ్ చేయడం దారుణం

వంగూరు, అక్టోబర్ 18 : మెయిన్స్ రీషెడ్యూల్ చేయాలని కోరుతూ ఆందోళనకు దిగిన గ్రూప్-1 అభ్యర్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం దారుణమని బీఆర్ఎస్ మండల నాయకుడు జంగయ్య శుక్రవారం ఓ ప్రకటనలో మండిపడ్డారు. ప్రభుత్వం అభ్యర్థుల కోరికను మన్నించి గ్రూప్-1 పరీక్షలను రీ షెడ్యూల్ చేయడం మరిచి వారిపై దాడులు చేసి అరెస్టు చేయడం కాంగ్రెస్ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి అభ్యర్థనను మన్నించి పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని కోరారు.

మండల వ్యవసాయాధికారిణిగా నాగజ్యోతి

కోడేరు, అక్టోబర్ 18 : మండల వ్యవసాయాధికారిణిగా నాగజ్యోతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన శ్రీరామ్ హైదరాబాద్‌లోని ఎస్‌టీఎల్ ల్యాబ్‌కు బదిలీపై వెళ్లారు. ఆయనస్థానంలో సూర్యాపేట జిల్లా నుంచి తొలిసారిగా ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆమె కోడేరు వ్యవసాయ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల ఏఈవోలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మధుసూదన్‌రెడ్డి, పృధ్వీరాజ్, సురేష్‌రెడ్డి, సువర్ణ, నవ్యజ్యోతి, శివుడు తదితరులు పాల్గొన్నారు.

స్వేరోస్ కమిటీ ఎన్నిక

అమ్రాబాద్, అక్టోబర్ 18 : మండల స్వేరోస్ కమిటీ ఎన్నికను జిల్లా ప్రధానకార్యదర్శి శివశంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ ఎన్నికలో స్వేరోస్ మండల అధ్యక్షుడిగా మల్లికార్జున్, ఉపాధ్యక్షుడిగా భాస్కర్, ప్రధానకార్యదర్శిగా అమరేందర్, జాయింట్‌కార్యదర్శులుగా ప్రశాంత్, భాస్కర్, కోశాధికారిగా చంద్రయ్య, ప్రతినిధిగా సందీప్‌లతో మొత్తం 15మంది సభ్యులతో స్వేరోస్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, వెంకటేశ్, ఫర్ఫొద్దీన్, కిరణ్ పాల్గొన్నారు.

ప్రారంభమైన వట్టెం వెంకన్న పవిత్రోత్సవాలు

వట్టెం ఆలయంలో పవిత్రోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

బిజినేపల్లి, అక్టోబర్ 18 : మండలంలోని వట్టెం గ్రామంలోగల అడ్డగట్టుపై వెలసిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి పవిత్రోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలు మరోమూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రతాప్‌రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీమన్నారాయణస్వామి, ఈశ్వరయ్య, హకీం మురళి భక్తులు ఉన్నారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ

చారకొండ, అక్టోబర్ 18 : చారకొండ నూతన ఎస్సైగా శంషొద్దీన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సైగా వెంకట్‌రెడ్డి బదిలీపై ఉప్పునుంతలకు వెళ్లారు. మహబూబ్‌నగర్ ట్రాఫిక్ ఎస్సైగా పనిచేస్తున్న శంషుద్దీన్ బదిలీపై చారకొండకు ఎస్సైగా వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు.

ఉప్పునుంతల ఎస్సైగా వెంకట్‌రెడ్డి

ఉప్పునుంతల, అక్టోబర్ 18 : ఉప్పునుంతల ఎస్సైగా వెంకట్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలను తీసుకున్నారు. ఎస్సై లెనిన్ జిల్లా కేంద్రానికి బదిలీ కాగా చారకొండ ఎస్సైగా పనిచేస్తున్న వెంకట్‌రెడ్డి ఉప్పునుంతల ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

పెంట్లవెల్లి, అక్టోబర్ 18 : ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ.. విద్యార్థులకు పాఠాలు బోధించకుండా డుమ్మాకొడుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా నాయకుడు ఈశ్వర్ విద్యాశాఖాధికారులను కోరారు. శుక్రవారం జటప్రోల్ జెడ్పీ పాఠశాలను పరిశీలించారు. సైన్స్‌టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లుశెట్టి కొంత కాలంగా పాఠశాలకు రావడంలేదని ఆయనపై చర్యలు తీసుకోవాలని హెచ్ఎంకు శ్రీనివాసులుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఇదేవిధంగా విధులకు డుమ్మాకొడుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు తరుణ్ ప్రకటనలో విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఊర్కొండ, అక్టోబర్ 18 : బాధిత కుటుంబానికి పలువురు రాజకీయ నాయకులు ఆర్థికసాయం అందజేశారు. మండలకేంద్రానికి చెందిన చంద్రయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండలానికి చెందిన పలు రాజకీయ నాయకులు బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తమ అనుచరుల ద్వారా ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన తలసాని అనీల్‌రెడ్డి, రూ.5వేలు, నిఖిల్‌రెడ్డి రూ.5వేలు, సంతోష్‌రెడ్డి రూ.5వేలు, శ్రీశైలం రూ.3వేలు, బీజేపీ నాయకులు జనార్దన్‌రెడ్డి రూ.5వేలు మొత్తం రూ.23వేలు బాధిత కుటుంబానికి అందజేశారు.

వైద్య విద్యార్థినికి చేయూత

వెల్దండ, అక్టోబర్ 18 : మండల కేంద్రానికి చెందిన హాసిని అనే విద్యార్థిని నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో సామాజిక సంఘసేవకులు పాపిశెట్టి రాము విద్యార్థినిని సన్మానించారు. వైద్యవిద్యకోసం తనవంతుగా సాయంగా రూ.10వేలు నగదు ప్రోత్సాహం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, నాయకులు మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.